క్లుప్తంగా

అవినీతి పాలనను ఎండగడితే కేసులా?



మహబూబాబాద్ రూరల్: సీఎం కేసీఆర్ సర్కార్ చేస్తున్న అవినీతి పాలనను ఎండగడుతూ వైఎస్సార్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పోరాటం చేస్తుంటే అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోత్ రాములునాయక్ అన్నారు. షర్మిలపై అక్రమ కేసులు పెట్టడం సరికాదంటూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి మంగళవారం పార్టీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. బాసు, సురేష్, హత్తిరాం పాల్గొన్నారు.

వివాదంపై విచారణ జరిపించాలి

నెహ్రూసెంటర్: మండలంలోని గడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువుపై ముదిరాజ్‌లు, ఆదివాసీ, గిరిజలకు మధ్య జరుగుతన్న వివాదంపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారికి చెరువును కేటాయించాలని ఎల్‌హెచ్‌పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ గుగులోత్ భీమానాయక్, స్వేచ్ఛా జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ రషీద్ ద్రవిడ్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడిగా నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాలెపాక వెంకన్న, సర్పంచ్ వస్తం నాయక్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణం



దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం గ్రామంలో శ్రీదేవి, భుదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి తిరుకల్యాణం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు నూకల వెంకటేశ్వర రెడ్డి సర్పంచ్ హిమబిందు దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఆదిశంకరాచార్య జయంతి

మహబూబాబాద్ రూరల్: జగద్గురువులు బ్రహ్మశ్రీ ఆదిశంకరాచార్య భగవత్ పాదుల వారి జయంతి మహోత్సవ పూజా కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షుడు దోనోజు పరిపూర్ణాచార్యులు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండోజు నాగార్జునాచార్యులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగోజు సతీష్ ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



కురవి: రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల నాయకుడు పెనుగొండ వీరభద్రప్రసాద్‌రావు అన్నారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో కురవి, సీరోలు మండలాలకు చెందిన డీలర్లు చలో వరంగల్ కార్యక్రమానికి ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. నాయకులు సత్యనారాయణ, నాగబ్రహ్మాచారి, వెంకన్న, ప్రసాద్, మణెమ్మ, సురేష్, నరేష్ పాల్గొన్నారు.

'శ్రీరామానుజుల తిరునక్షత్రోత్సవం'



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో భగవత్ శ్రీరామానుజాచార్యుల వారి 1006వ తిరునక్షత్రోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై లక్ష్మీనారాయణాచార్యులు ఆధ్వర్యంలో వైష్ణవ సంప్రదాయం ప్రకారం విశిష్ట పూజలు చేశారు. శ్రీరామానుజాచార్యుల వారిని ప్రత్యేకంగా ఆదిశేష వాహనంపై కొలువుదీర్చి అభిషేకం చేశారు. స్వామి వారిని పట్టువస్త్రాలతో ప్రత్యేక అలంకరణ చేసి అర్చనతో సేవాకాలం నిర్వహించారు.

చాత్తాద శ్రీవైష్ణవ సంఘం ఆధ్వర్యంలో...

పట్టణంలోని రామచంద్రపురం కాలనీలో చాత్తాద శ్రీవైష్ణవ సంఘం ఆధ్వర్యంలో జగద్గురు రామానుజాచార్యుల వారి తిరునక్షత్రోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సుదర్శనస్వామి వారి జయంతి విశిష్టతపై ఉపన్యసించారు.

ఊరూరా 'బీఆర్ఎస్ జెండా' పండుగ



మహబూబాబాద్ రూరల్: జెండా ఎగురవేస్తున్న ఏఎంసీ చైర్మన్ రాజశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ రంజిత్



మహబూబాబాద్: జెండా ఎగురవేస్తున్న ఎంపీ కవిత, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు



మహబూబాబాద్ అర్బన్: జెండా ఎగురవేస్తున్న నాయకులు



దోర్నకల్: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



గూడూరులో..

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఊరూరా పార్టీ జెండాలను ఎగురవేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎంపీ మాలోత్ కవిత ఎగురవేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని, బీఆర్ఎస్ పార్టీ దేశంలో శాసించే స్థాయిలో ఉందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వానికి ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, భరత్‌కుమార్‌రెడ్డి, మార్నేని వెంకన్న, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



మరిపెడ రూరల్: అబ్బాయిపాలెంలో..



నర్సింహులపేటలో..



కురవిలో..



దంతాలపల్లిలో..



బయ్యారంలో..



పెద్దవంగర: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



మరిపెడలో..



చిన్నగూడూరులో..



కేసముద్రంలో..

ఎంపీకి హైవే బాధితుల వినతి

మహబూబాబాద్: ఎంపీ మాలోత్ కవిత ప్లీనరీకి వెళ్తున్న క్రమంలో జిల్లా కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట నేషనల్ హైవే బైపాస్ బాధితులు రమేష్, రాజయ్య, సందీప్ , శ్రీకాంత్ ఎంపీకి వినతిపత్రం అందజేశారు. హైవేతో 150 మంది నష్టపోవాల్సి వస్తుందని న్యాయం చేయాలని వారు కోరారు. పూర్తి విషయాలను తెలుసుకుని న్యాయం జరిగేలా చూస్తామని ఎంపీ హామీ ఇచ్చారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

నర్సింహులపేట: ప్రభుత్వం తీసుకోచ్చిన జీఓ 51, గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బంది విధించిన మల్టీపర్పస్ విధానంను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు మంగళవారం గ్రామ పంచాయతీల సంక్షేమ సంఘం అధ్వర్యంలో మండల కేంద్రంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల కమిటీ అధ్యక్షుడు మెరుగు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి రమేష్, శేఖర్, కారోబార్లు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

కేసముద్రం: మండలంలోని ఇంటికన్నె గ్రామంలో 10వ తరగతి పూర్తి చేసి పాలిటెక్నిక్ కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షల పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పులి దేవేందర్, నవీన్, సతీష్, నర్సింగరావు, గోపాల్‌కృష్ణ పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో ఉద్యమం

కేసముద్రం: అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని ఎంసీపీఐయూ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అమరవీరుల ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పించారు. మే 1వ తేదీ వరకు గ్రామాల్లో అమర వీరుల వారోత్సవాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కంచ వెంకన్న, ఉపేందర్, సలీం, మల్లయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండనోళ్లు అధికారంలోకి వస్తారా?

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

దోర్నకల్: అంతర్గత కుమ్ములాటతో ఐక్యంగా ఉండలేని కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని చిలుకొయ్యలపాడు గ్రామంలో రూ.2.67 కోట్ల నిధులతో 4.47కిలో మీటర్ల మేర చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులతోపాటు గ్రామంలో చేపడుతున్న సిమెంటు రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెరిగి ఒకరి కాళ్లు మరొక నేత లాగుతున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి మరిపెడ పర్యటనలో తనపై చేసిన ఆరోపణలు నిరూపించకపోతే చెప్పుతో కొడతానని చాలెంజ్ చేస్తే కాంగ్రెస్ నాయకులు ఒక్కరూ నోరు విప్పలేదన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దరంసోత్ బాలునాయక్, జడ్పీటీసీ సభ్యురాలు పొడిశెట్టి కమల, పీఏసీఎస్ చైర్మన్ కొంపల్లి సీతారామిరెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నున్నా రమణ, ఎంపీటీసీ సభ్యులు విజయపాల్‌రెడ్డి, సర్పంచులు ఉపేంద్ర, కొండపల్లి రాధిక, బీఆర్ఎస్ నాయకుడు బోయిన రంజిత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మేడే ఘనంగా నిర్వహించాలి



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు

నెహ్రూసెంటర్: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా గ్రామగ్రామాన, వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడబోయిన శ్రీశైలం పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా కమిటీ సమావేశం ఎండీ ఉస్మాన్ అధ్యక్షతన మంగళవారం సంఘ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, గునిగంటి మోహన్, గారె కోటేశ్వర్‌రావు, ముల్క మురళి, కారపాటి వెంకన్న, తదతరులు పాల్గొన్నారు. మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అన్నారు. మేడే ను కార్మికులు విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం ఆధ్వర్యంలో ఉత్సవాల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

కురవి: కార్మికులు, కర్షకులు, యువకులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల సమితి సమావేశం నిర్వహించారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో ఎర్రజెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజన్న, ఉప్పలయ్య, సమ్మయ్య, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో 'ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే'

మరిపెడ రూరల్: అంగన్‌వాడీ కేంద్రాలను అర్హులైన లబ్ధిదారులందరు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ ఐసీడీఎస్ సీడీపీఓ శిరీష అన్నారు. మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని పత్తికుంటతండా అంగన్‌వాడీ కేంద్రాల్లో 'ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే' మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఐదు ఏళ్లు నిండిన పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లు అందజేసి వారిని సీడీపీఓ అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ జినుక మణి, అంగన్‌వాడీ టీచర్లు సంపూర్ణ, లక్ష్మీకాంత, కమల, సత్యవతి, లలిత, కృష్ణకుమారి, ఆయాలు పాల్గొన్నారు.

గార్ల: గార్లలోని మజీద్ సెంటర్ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ మేళా కార్యక్రమంను సూపర్‌వైజర్ శారద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీ టీచర్లు పిల్లలకు పాఠాలు బోధిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీచర్లు శారద, కృష్ణకుమారి, పద్మావతి పాల్గొన్నారు.



మరిపెడ రూరల్: చిన్నారులను అభినందిస్తున్న సీడీపీఓ శిరీష

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



మాట్లాడుతున్న మొలకూరి జగ్గన్న

నెహ్రూసెంటర్: జిల్లాలో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను, కాంటాలను వెంటనే ఏర్పాటు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుణ్యం ప్రభాకర్, మొలకూరు జగ్గన్న అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం సంఘ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కొన్ని కొనుగోలు కేంద్రాలకు పంటలు తీసుకువచ్చిన కాంటాలు పెట్టడం లేదని అన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో పంటలు తడిసి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. సమావేశంలో బిక్షం, పాపయ్య, రంగయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

టెలిగ్రాంకు మెసేజ్.. రూ.28 వేలు మాయం

మహబూబాబాద్ రూరల్: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నప్పటికీ ప్రజలు మాత్రం ఇంకా మోసపోతూనే ఉన్నారు. అందుకు ఉదాహరణ జిల్లా కేంద్రంలో ఒకరు సైబర్ నేరగాడి బారినపడి రూ.28వేలు పోగొట్టుకున్నాడు. మహబూబాబాద్ టౌన్ సీఐ వై.సతీష్ మంగళవారం రాత్రి కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా కేంద్రానికి చెందిన జంజిరాల రవికుమార్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడికి టెలిగ్రాం ద్వారా ఒక మెసేజ్ వచ్చింది. వేసవి సెలవుల్లో ఖాళీగా ఉంటున్నారు కదా.. ప్రైవేట్ ఉద్యోగం ఇస్తామని అవతలి వ్యక్తి మెసేజ్ పెట్టగా రవికుమార్ నమ్మి సరే అన్నాడు. వెంటనే టెలిగ్రాంకు ఒక లింక్ రాగా దానిని ఓపెన్ చేయగానే అతడి ఖాతాకు ఓటీపీ వచ్చింది. ఆ ఓటీపీని అవతలి వ్యక్తికి చెప్పగానే ఉపాధ్యాయుడి ఖాతాలో నుంచి రూ.28వేలు డ్రా అయినట్లు మేసేజ్ వచ్చింది. దీంతో మోసపోయినట్లు గుర్తించిన రవికుమార్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

5.50 క్వింటాళ్ల ఇనుప రాడ్డు చోరీ

మహబూబాబాద్ రూరల్: ఓ నూతన ఇంటి నిర్మాణం కోసం తీసుకువచ్చిన ఇనుప రాడ్డు చోరీకి గురి కాగా ఆ ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్‌కు తరలించామని మహబూబాబాద్ టౌన్ సీఐ వై.సతీష్ మంగళవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీ ప్రాంతంలో బానోత్ శారద కొత్త ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. ఆ పనిలో భాగంగా ఇనుపరాడ్లు తీసుకువచ్చి ఇంటి నిర్మాణ ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్నారు. ఈనెల 23వ తేదీ అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు 5.50 క్వింటాళ్ల (రూ.45వేల విలువ గల) ఇనుపరాడ్డును దొంగిలించుకుని తీసుకెళ్లారు. బాధితురాలు 24వ తేదీన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా టౌన్ ఎస్సై వి.దీపికారెడ్డి కేసు నమోదు చేసి విచారణ జరుపగా బానోత్ రవి, బానోత్ మోహన్, ఆంగోత్ వంశీ అనే వ్యక్తులు ఇనుపరాడ్డు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. దీంతో వారిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

మాజీ సర్పంచ్ మృతి

డోర్నకల్: ఉయ్యాలవాడ గ్రామానికి రెండుసార్లు సర్పంచ్‌గా పని చేసిన వక్కంతుల కృష్ణమూర్తి(87) సోమవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నున్నా రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, నాయకులు నివాళులర్పించారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు..

బయ్యారం: మండలకేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మాధిని శ్రీను(40) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. జిల్లాని కొత్తగూడ మండలంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీను కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతడికి భార్య ఇద్దరు కుమారులున్నారు. పలువురు ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

మలేరియా నిర్మూలన దినోత్సవ ర్యాలీ



కొత్తగూడ: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, వైద్య సిబ్బంది



మరిపెడలో మానవహారం..

మరిపెడ: మరిపెడలో వైద్య సిబ్బంది ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి గుగులోతు రవికుమార్, పీహెచ్ఎన్ కోటేశ్వరి, సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, రాధకుమారి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: మలేరియా నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ప్రధానమైందని పీహెచ్‌సీ వైద్యాధికారి శివప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఏకలవ్య గురుకుల ప్రిన్స్‌పాల్ హేమంత్‌నాయక్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

గార్ల: ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా గార్లలో వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీపీ శివాజీచౌహాన్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ డాక్టర్లు అవినాష్, రాజ్‌కుమార్ జాదవ్ పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా కురవి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది మంగళవారం ర్యాలీ నిర్వహించారు. మలేరియా అరికట్టేందుకు అందరం కలిసి కృషి చేయాలని డాక్టర్ విరాజిత అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కరుణాకర్, గౌసుద్దీన్, శ్రీధర్, రాజేందర్, కుమారి, వినోద, మరియా, కాలేశ్వరీ, నిర్మల, జయమ్మ, విజయ పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని అయోధ్యపురం పీహెచ్‌సీలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ యమున, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

సరుకుల మాయంపై చర్యలు తప్పవు

- డీసీడీఓ విజయకుమారి

గూడూరు: కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ విద్యాలయంలో సరుకులు మాయం చేసిన వారిపై చర్యలు తప్పవని డీసీడీఓ విజయకుమారి అన్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ విద్యాలయంలో మంగళవారం డీసీడీఓతో పాటు ఎంఈఓ శ్రీదేవి, స్కూల్ కాంప్లెక్స్ అధికారి కాంతారావు సరుకుల మాయంపై డీఈఓ రామారావు ఆదేశాల మేరకు విచారణ జరిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్లతోపాటు సరుకుల నిల్వ, ఖర్చుకు సంబంధించిన రిజిస్టర్లను అకౌంటెంట్ నీల చూపలేదన్నారు. జరిగిన తప్పిదంలో స్టాక్ రూం అకౌంటెంట్ నిర్లక్ష్యం కనిపించిందని, కానీ డీఈఓ అంతకుముందే ప్రిన్సిపాల్‌కు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సోమవారం జరిగిన సరుకుల మాయం కథనం నిజమేనని, విచారణ నివేదిక జిల్లా అధికారులకు అందిస్తామని, బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. ఇదిలా ఉండగా జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలల్లో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని బదిలీ చేయాలని టీబీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూక్య సురేష్‌నాయక్ కోరుతూ.. ఎంఈఓ ద్వారా డీసీడీఓకు వినతిపత్రం అందించారు. గూడూరు కస్తూర్బాలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న సిబ్బంది, టీచర్లతోనే ఇలాంటి సమస్యలు జరుగుతున్నాయని, తప్పకుండా వారిని బదిలీ చేయాలని కోరారు. కాగా, కస్తూర్బాగాంధీ బాలికల ప్రిన్సిపాల్ మేడ వసంతపై ఆరోపణలు రుజువు కావడంతో ఆమెను జిల్లా విద్యాశాఖ అధికారి మంగళవారం సస్పెన్షన్ చేశారు.



మాట్లాడుతున్న విజయకుమారి

ప్రవర్తన మార్చుకోవాలి

గూడూరు: రౌడీ షీటర్లు ప్రవర్తన మార్చుకోకుండా రౌడీయిజం చేస్తూ పట్టుబడితే పీడీ కేసులు నమోదు చేస్తామని ఎస్సై రాణాప్రతాప్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం మండలంలో రౌడీషీటర్లుగా గుర్తింపు పొందిన 8మందికి ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇప్పటి నుంచి రౌడీ షీటర్లలో ఎవరైనా సరే అక్రమ వ్యాపారం చేయడం, శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలతోపాటు పీడీ కేసులు నమోదు చేస్తామని, ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు.

కళ్లకు గంతలతో వీఓఏల నిరసన



గూడూరులో..



గార్లలో..

ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. మంగళవారం వీఓఏలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సమ్మె పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

\- గూడూరు/గార్ల/కొత్తగూడ/బయ్యారం/దంతాలపల్లి/ నెహ్రూసెంటర్

బొడ్లాడ గ్రామంలో కార్డన్ సెర్చ్



దంతాలపల్లి: మండలం బొడ్లాడ గ్రామంలో తొర్రూరు డీఎస్పీ రఘు ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారు జామున గ్రామంలో కార్డన్ సెర్చ్ చేపట్టారు. సరైన వాహన పత్రాలు లేని 25 మోటారు సైకిళ్లను, 2 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గుడుంబా తయారీకి ఉపయోగించే 40కేజీల నల్లబెల్లం, 2కేజీల పటికను పట్టుకున్నారు. 100మద్యం సీసాలు, 75 బీరుసీసాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు తోడ్పాటు అందివ్వాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై కూచిపూడి జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.